
రాగ
చాళిక
మల్లాది
రామకృష్ణ
శాస్త్రి



రోహిణీకార్తె ముదిరింది. రోజు ముద్దలక్ష్మి ప్రోగింది. ఆ దుండుడుకు పైరగాలి కెగిరి తీగా పందిరిమీద మారాకుచాటు మల్లెమొగ్గ మళ్ళీ ఒళ్ళు విరుచుకుంది. పడుచుదనం—ఉవ్వెత్తున్మి బాజాబందు ఒరుసుకుంది.

పన్నీరు ఘుమఘుమ లాడంగా, పచ్చ కప్పురము ఘుమఘుమలాడి పానుపు అమరించంగా, మంచి గంధము సమ్మతంగా రొమ్ము కమ్ముకోగా, పైతిప్పి కినుకనగా, కినరుగా, బిడిముడిగా, వడిగా విడిగా, పట్టు తప్పి, కట్టు తప్పి, బడ్డకానికి పవ్వళింపు సేవ చేసింది:

—అర్థం చేసుకోవే అమ్మడూ !

కొండంత ఎండ కాచేది, కొసరు వెన్నెలకే—పూజలకు పూసే పూవుల్లో పుట్టి, మన కులం యీడేరింది, పురుషుడు చేసుకున్న పుణ్యానికే—!

—విని విని, రాజాయి చిన్నకూతురు, కాళ్ళ పారాణి, జరీ కుచ్చెళ్ళు రాపాడంగా, పెదవి విదరి—మునివేళ్ళ మెటికలు విరిగి, కాటుక కళ్ళు కసిగా సోకు చేసుకోగా, ఆ నైనం చూసి, ఆ వాలకం చూసి,— చూసీచూడనట్టు అబ్బురాలుపోయి,— "అసి బంగారంలాంటి భదవా! ఆ సురుముకే అలవాటుచేసుకోవే,—మొగుడొస్తే నా మోమాటపడేను !

ఆ చూపులే నీ కళ్ళ కాపురం చేయనీవే,—వళ్ళు మాలిన వాలకాన వచ్చి, కొనేవాడు—చేకొనేవాడు జాలినంత సంబరపడేను !

పెదవితో, అలా—అలా సుతువుగా బెదరించవే, —మన విలువ మరీ మరీ హెచ్చేను. అన్నీ తెలిసి అమాయకురాలివై మెలగవే,—చెంగాటానికి చెంరేగిన వాడువేలవెన్నైనంత మెచ్చేను !

అమ్మడూ! సంబెపడంగావే,—చల్లగాలి సానివాడకు మళ్ళేను కాని,—స్వగృహంలో కూర్చుకుని సంధ్యావందనం చేసుకొనేవారూ—చరసుల్లైనవారు,—చాలినవారూ, ముడికట్టుకున్నంత ముక్కువతో, అనుష్ఠానం తీర్చుకునేంత అక్కరతో, పనివేళా, యిలా దయ చేసేరు:

దయచేయనీ .... అన్నైన మన దయ:

పరగణాలో, ఓరచూపు పొందకారుల—దోర మనసు నిలవనీయనితనం,—ఆశించినవారు నిలువ లేని తమకం, మనయిలువానికి, వేసీవేయని పరువే!

కలవా రసకునేరు కదా,—మన కులానికి పాత పాట, రూకలున్న లోకానికి రాచబాట—ఆమాటే ఘనతగా, కలకాలం మనకు దక్కాలి, అమ్మడూ ,

పక్కపానుపుమీద పవ్వళించంగ, పడక సేయంగా విరవళ్ళు పోయేవాడు, పడిమంతరపు ఒడిదుడుకుల పడుచువాడి నముకొనేవాడే కానీ,—కానిపోని పతాకున వచ్చి, వరాలు కొంగున కట్టి, బిరుదు మగని వలె బింకాలకు పోయి, గడియో, అరగడియో వళ్ళు బిగిసి చేపట్టి, అల్లంతకే, ఆవంతకే ఆదమరచే నముకొనే, అద నెరిగిన పడుచు ముదునరి కానీ,—రానీ !—అది వారి గీత !—రేపూ మాపూ రేక పండిన వారిదే భాలభోగం—

# రాగమాలిక

అమ్మడూ ! అగురు ధూపం, అత్తరువు దీపం, పది కాలాలపాటు, మన పడకటింట రాజసాలు పోవలెనే !— ఆ అనవాయతి తప్పరాదమ్మ !.., కను కన్నవానికి,—పరసాలకు దైవ మనుకున్నవానికి. కలనైన తలవంపులు కారాదమ్మ !

మా బాల కన్నులు పద్మాలబోలు! అని

అయిన నలుగురికీ తెలిసేందుకు తలవాకిట పద్మాల ముగ్గులు వేయించాను: తీరని కోరికల వారు, తీర్చైనవారు, రాజసాలవారు రాజ్యాలవారు, కుదురైనవారు మక్కువ లున్నవారు, సంబరాలు పోవగా,—బహుపరాక్‌గా, గుమ్మానికి, జంట తోరణం కట్టించాను. అంతఃపురాలవారలు కాము,- అందుబాటులో వారమే, కాని, పుణ్యానికి పోయే గణ్యతే మాది,—అని హెచ్చరికగా, మన ముందువాలో చిలకవంబరం మాధవస్వామి కోయిలకు జేర్చాను. అది,—అక్కడ జేరిన పెద్ద అందరికీ కనువందు వాయెనే !— అందరిమాట కేమిగాని,—మామిడితోటలో సోమయాజులుగా రున్నారే,—వా రంతటివారు, ఏనాటి మురిపెమో, ఏనాటి ముచ్చటో జ్ఞాపకం తెచ్చుకున్నారో ఏమో —అట్టే నావంక అదో తీరుగా చూసి, అనుకో కుండానే అడుగు ముందుకువేసి, పిన్న లున్నారనే సంకోచమన్నా లేకుండా,—

'రాజాయీ, మీ తోటలో సన్నజాజి పూసిందా, సంపంగి పూసిందా—మరుమల్లె పూసిందా, మన్మథ బాణం పూసిందా !" అని, అనువుగా, చెక్కిలి నిమిరి వంతా చనువుగా, మన కుశల మడిగినారే.

అప్పుడు నేనేమని మనవి చేసుకున్నా నను కుంటివి !

'పెదుమవారై యుండగా పదేపదే మమ్ము దీవించినవారు—మా లోగిలి మరియాదలు తమకు తెలియనివా ? జాజులూ, మల్లెలూ జడపాయకే—సంపంగులూ, గొజ్జంగులూ సిగపాయకే—వాటి వైభోగము అంతవరకే—

మా తోటలో, వేసింది తులసి మొక్క—పూసింది పారిజాతం. ఆ పూలైనా ఆడంబరానికి కాదు. అర్పణకు కాదు. ఏనాటికైనా,—ఎండకన్నెరుగని ఏకాంతసేవకే—పెదవి కదిలితే, కెంపులు మురిసేను. కన్నార నవ్వితే నీలాలు కురిసేను. మన సార పలుకరించగా, మాణిక్యాలు మెరసేను—వయసే ఆరతి ! వయారమే అర్చన ! .... అందుకు ముచ్చట పడే,—స్వామివారు, లోకంలో కులమింటి కన్నెలకు అలవిమాలిన వరాలు, మా పరం జేసేరు. పూవులు పూజలకైతే—యీ పుణ్యం మా కబ్బదు. ఇంత గణ్యత మాకు దక్కదు. మా యింట కురిసేది, మంచి ముత్యము కాదా !—'

ఈమాటకు వా రుప్పొంగినారు.

'మంచి ముత్యమైతే,—ఏ మహారాజా పర మయేనో"—అని చమత్కారాలు పోయినారు.

'మా యింట, ఆ కథ పుట్టరాదు !—అని నే తెలుసుకున్నాను.

అదే మాకు ఆనందం ! అన్నారు వారు.

మీ ఆనందమే మా ఐశ్వర్యం ! అని మనసులోనే అనుకున్నాను నేను.

అమ్మడూ, పెద్దల కటాక్షం అలా మన మీద ఉన్నది గనుకనే యింత వృద్ధికాము

మైనాము. సానులమైనా—కానివారికి దాసోహ మనలేదు. మన అంతస్థుకు తులదూగని మారాజునైనా మన్నించలేదు. ఔనమ్మా ! ఆ కథ నీవు వినలేదు కాదూ !

మా ముత్తవ, పేరుకు మాధవీలత—రూపుకు మెరుపుతీవె,—వేయి దివిటీల తళుకుతో, వెన్నెలంత కులుకుతో,— నిలువు పాపిటతో, నిండు వాల్జడతో,— మాధవస్వామివారి ముఖమంటపంలో —కులదైవానికి వాల్గాపుల తొలిసారి మన్నన లిచ్చేందుకు, శృంగారంగా నిలువంగా,—వరగణాలోవారు, పేరుపేరున కానుకలు పంపంగా,—పెద్దలందరూ కొలువుతీరి ఉండగా,—తా నేర్చిన విద్దెలు దేవరకు విన్నవించుకున్నదై,—బింకాన బిడియాన పెద్దలకు మ్రొక్కి—పిన్నవారిని చూసి చిరునవ్వు నవ్వి—ఆ కానుకలూ, కట్నాల వంక కన్నెత్తి చూడక—తల వంచుకుని, తన దారిని తాను రాగా—అందరూ—అదేమా అని విస్వెర పోయినా రట !—ఎన్నడూ లేనిది ఏమీ విడ్డూర్య మను కున్నారట !

ఔనమ్మా !—మన యింట బాలాకుమారి పరువుకు వచ్చిం దనంగా,—స్వామివారి సన్నిధిలో నాట్యం చేయడం, మనసైనవారు కానుకలు పంపడం,— అన్నింటిలో ఎన్నికైనది, తా నందుకోవడం— అక్కడి పెద్దలు ఆమోదించడం—అలవాటు. తాము పంపిన కానుకలు, చిన్నది స్వీకరించిందని, ఆ ఫలానావారికి తెలియంగనే—వారు సంజ పొద్దుకు తరలిరావడం, ముద్దులూ, మురిపాలూ యిచ్చుకోవడం, సరసను జేరి పాయసం పుచ్చుకోవడం—ఆచారం !

అది—తల్ల్రిందులు కాగా—అందరి మాటకేం గాని,—ఆ మారాజు బిడ్డమాత్రం మహోగ్రుడై పోయినాడట !—

ఔను, వారు మరి సామాన్యులా—వారి పెద్దలు పాపిరెడ్డి వెంకటాద్రినాయని వారి హయాములో రాజ్యం చేసినవారట! అప్పటికీ రాజ్యం అంత రాజసం వారిది. బలిమి ఎంతో బింగ మంత ! కలిమెంతో కార్పణ్య మంత !—

"ప్రపంచంలో న్యాయమనేది లేకుండాపోయింది ! లెక్కప్రకారం ఆదాయపుపన్ను కడితే చిప్ప చేతికివస్తుంది. కట్టకపోతే జైలు కెళ్ళాల్సివస్తుంది" ఒక వ్యాపారస్తుడు మిత్రుడితో మొరపెట్టుకున్నాడు.

ఎ. రామమూర్తి (హైదరాబాదు)

విన్నదే తడవుగా పాలకీ బోయీలను పంపించినారట. పట్టి తెమ్మని బంటు నంపినారట. వానికి వత్తాసుగా విచ్చుకత్తుల వారి నంపినారట !— అంతకూ చాలదేమో అని దివిటీలవారి నంపినారట ! పాలకీ ఎక్కనన్నదో ఆ యిల్లు పరశురామ ప్రీతి చేయమన్నారట !—

ఇది ప్రళయమే అని ప్రజ లనుకున్నారు.

మాధవి మాత్రం తొణకలేదు!

'పట్టపురాణులమా ! మాకు పాలకీ లెందుకు !— పాదచారులమయి వచ్చేము. పదండి.'

మరొక్కమాట !—సంతలో దొరికే సరుకు కాదీ రూపు. చాలినవారి దర్పానికి బెదరిపోదీ చూపు !

స్వామివారి వరాన్ని నేను. పరువెరిగి వచ్చి ప్రసాదంగా, స్వీకరించమనండి' .... అన్నదట !

నిజాని కిది దురుసుతనమే,—కాని, వారూ ఏ కళ నున్నారో—పైగా, ఆలయానికి దయచేయమంటే భీష్మించుకోవడం అపచార మేమో, అక్కడికి రానేవచ్చారట.

రాంగానే,—చూసీచూడన ట్టూరుకుందిట.వారు మరింత చేరువ కాంగానే,—

మ్రొక్కాలి !—అనేసిందట !

ఆఁ—తనకు మ్రొక్క మన్నదిగా, యీ ధగిడే! అనుకుని వారు అట్టే మిడిసిపడ్డారట. అలంకారంగా ధరించుకున్న కరవాలం ఒడిసి పట్టారట ! హుంకరించారట. అపకాన, మాధవి కిలకిల నవ్వి, మతారంగా పిడికిలి పట్టి, తర్జనితో స్వామివారిని నిర్దేశించిందట— కాని అప్పటికీ వారు గ్రహించలేకపోయిరట !

అంతలో మాధవి అన్నదట కదా—

'అయ్యలూ—మోహాలు నేర్చిన వాడవు మ్రొక్కించుకోలేవా !—సాము నేర్చినవారు సరసాలు నేరరా !

మానధనులట వీరు: మాధవునికి కేల్మోడ్చితే మగసిరికి లోటనుకునేవారు: దేవర సన్నిధిని సాగిలపడి 'దేహి' అనలేరా వారు:

వారి దీ తీరైతే 'యాహి' అని నే ననలేనా—?'

విని విని, వా రంతలో, తెలుసుకున్నవారై— సన్నిధిలో సాష్టాంగపడినారట. మాధవి వారి శిరస్సును, వామపాదంతో పరామర్శించిందట.

అది, పరాభవ మనుకున్నారు వారు!

మాధవి, మరి ఒక్కసారి నవ్విందట !

అయ్యలూ—అలవాడు మీరు, అనుభవించిన ముచ్చట. - అర్థముకాలేదు వీరికి-ఆ యెవో ! ఆ యోగం లేదు వీరికి—' అంటూ వారి వంక అప్పటికి చూసి,—

శ్రీమంతులవారూ !—సరసంలో బడ్రనేటు తినడం సామాన్యం. చిలిపి సేతలకు మెర మెచ్చుగా చెక్కిలి నొక్కులమీద ముక్కున పడటం అతి సామాన్యం ! బలిమాలి ప్రణమిల్లి, ప్రసన్నను చేసుకొనే సరసకాని పాదతాడితులు కావడం—మహామహులకే మహాప్రసాదం.

పారిజాతం కథ తాము వినలేదు కాబోలు.

ఏవో చిడిముడిసేతలు చేసి,— కామేశ్వరి కన్యక కాగా,—ఆదిదేవుడు, అంబ పదముల వ్రాలినాటు ! ఆ పాటుకు ఆ తల్లి పదముల, అందెలు

వారి శిరసు నోకి ఘలు ఘల్లు మనంగా—ఆ రవళి వినాగున్నదంటే,—యిన్నాళ్లకు నిన్నాంచినావని— మన్మధుడు కిలకిల నవ్విన ట్లున్నదట !—ఈ కవిత్వము చెప్పినవాడు సరసుడు కాడు—సన్యాసి—యిదీ తాము చదివివుండరు.

ముగ్గురు మూర్తులలో—ఒక్క శిరస్సుతో కాలక్షేపం చేస్తూన్న చివరి యిద్దరికే, ఆ ముచ్చట తీరింది. నాలుగు తలలున్నా, తొలివేల్పు తానైనా బ్రహ్మకు ఆ యోగం లేకపోయింది. చిత్తగించారా !

కనీసము తాము అమరుకమైనా, చిత్తగించి ఉంటే యీ స్వారస్యం తమకు అవగత మయేది.

కాలేదు ! మీరు బ్రహ్మవంటివారు. మన్మధుడి కటాక్ష వీక్షణం మీమీద లేదు. తా మిక్కడ నిలువ పనిలేదు.'

అన్నదట ! వారూ, అంతో యింతో సరసులు గనుక, ఆ కా... ంతా గ్రహించలేదు గనుక, ఆగ్రహించటం మాని అనునయించారట. నవ్వేలు కొమ్మని అంజలి ఘటించినారట.

ఉహూ నసేమిరా !—ఏ కోరికైనా తీర్చే నన్నా రట !—

మాట తప్పరు కదా—అన్నదట !—మా పెద్దల మీద ఆన అన్నారట. పెద్దలు మెచ్చిన బ్రతుకేనా మీది—పెద్దలు యిచ్చిన పదవేనా మీది. ఎంత మాట అన్న దిది అని ఉలికిపడకండి.

మీకు యిల్లా లున్నదని లోకానికి తెలుసు.

ఆమె ఉత్తమాయిల్లాలని, పరగణాకు తెలుసు—ప్రభువులకు తెలుసు. అకంట నీలాలు కారటం, నీలినవారి కెరుకలేదు గాని, పరివారానికి తెలుసు. మీ రెందుకు అవతరించారో ఆ దైవానికే తెలుసు!

ప్రభువులూ ! కొరకొరలాడకండి. కోరమీసం దువ్వకండి—యిచ్చిన మాట మీరకండి. పోయి ఆ మానవతి పాదాలు మరీ మరీ కన్నుల కద్దుకోండి!

అదీ నా కోరిక!—'

అలా అన్నదటమ్మా !—

ఆ ఋణ మెలా తీర్చుకోను మాధవి !

అన్నారట వారు. 'స్వామి కరుణించటంగా, సంక్రాంతి పండుగలకు, మీ భవనంలో నాటపాల జరిగేను. మన్మథ మొలకైతే—మాధవుడు! మన్మథ బాణమైతే మాధవి! నాకు ఆ అనుగ్రహం చాలు' నన్నదట!—అంటూ, అంతలో వారి పాదములంటి —పుట్టి బుద్ధెరిగి నందుకు యీ పుణ్యం చేసుకున్నాను' అని కూడా అన్నదట. వారు అంతలో ఏనుగు నెక్కినారట!

ఎంతలో వచ్చింది సంక్రాంతి !—

వచ్చేసింది. దేవిడీ నుంచి వర్తమానం వచ్చింది.

మాధవుడు వెళ్లాడు.

నాటపాలవాడు—పండితులు సభతీరి ఉన్నారు.

మాధవి, గుమ్మంలో అడుగు పెట్టింది—మంగళవాయిద్యాలు మ్రోగినవి. పండితు లందరూ ప్రత్యుత్థానం చేసినారు. దేవేరమ్మ పసిపాపను మాధవి చేతుల్లో ఉంచుతూ—నీ దీవెన తల్లీ ! అన్నది.

తల్లీ అని పలుకరించావా, తల్లీ—అదే నాకు దీవన కావలె' అని ఆ యిల్లాలికి నమస్కరించిందట.

ఆ దీవెన మాధవికి ఎలా ఫలించిందో—ఆ జీవితం ఎంత ఘనంగా నడిచిందో,—అది మరో కథలే !—కాదు కూడదంటే వినిపించేసులే:

ఏలినవారికి, ఆనాడు, అలా మేలు చేసిందని,—తెలియంగనే— మాధవి మనిషి కాదు, దేవతామూర్తి అనుకున్నారు.

మరి, మన లోగిలికంత తేలిగాలజాడేనా చేరరు? నరసానికి సంబరపడేవా రెవ్వరూ ?—పెద్దలు తల లూచారే కాని, పడుచువారువెలి వేశారు. ఇంక ఆ వయసు ఏంకాను. మాధవస్వామి సన్నిధిలో మొరపెట్టుకున్నది. వారు మటుకు ఏం చేయ గలరు ?—మౌనం వహించారు.

వహించంగా, మాధవి తానో నిమ్మచిత్తంతో నాల్గై మాల అల్లుతూ కాలం గడిపేది. చింత లేని చిరునవ్వులాగా బ్రతికేది. అలా ఉండగా ఆలయానికి శ్రీ స్వాములవారు దయచేశారు: వారూ పడుచువారు: బ్రహ్మణ్యులే కాని, దుడుకువారు.

స్వామి సన్నిధిలో, ధ్యానంలో ఉన్నదట మాధవి: వారది గమనించి—ఎవరీ స్త్రీ అన్నారట!—వరార్యం వరాలున్నవారి పాదదాసి నన్నదట!— వైరాగ్య మన్నారట!—

కనుగిలిగి మెలగమన్నదట. కన్నెత్తి చేసినారట: కదలక నిలుచుని చిరునవ్వు నవ్విందట: కాలదన్ని పోయినారట. ఎత్తి నపాదం, బహుపరుషంగా ఒడిసి పట్టి, గౌరవం చెదరీయకుండా కూర్చుండబెట్టి—మ్రొక్కమన్నదట: నీకా—అని ఉరిమి, స్వామికంత చూసినారట!—స్వామి మౌనంగానే ఉన్నారట—అప్పుడు,—తనలో తాననుకున్నట్లు మాధవి స్వామి వారికి మనవిచేసిందట—అరునెలం పాపాలికే నాయనిలయరా పెట లవేరే,—మనిషి, నీనాటి అనుబంధమయ్యా—ఎన్ని జనల బాంధవ్యమయ్యా!

అయ్యలూ! తానే దైవమనుకొనుట, తత్వ జ్ఞానముకాదా— అందుకోసము యీ స్వాములు అవన్ని దారపోయలేదా—!

మరి,—నీవూ నేనూ నేలా!—

ఒక్కనాడు, నీవు నన్ననలేదు— వైరాగ్యమని—


వారు నీకన్న తెలిసినవారేమొ! యీ వేదవేద్యుని కన్న విడాకులెక్కువ చదివినవారేమొ— సంసారము సారములేని దనుకొని సన్యసించినవారికి—యీ గోపికా జారుని దర్శనమే కొరత తీర్చెనో, ఏమో,—

స్వామి కావలసిన, నేను కనుచాటయ్యెనుగాని,—యీ కళ్యాణ సుందరుని గాఢాలింగనం చేసుకోనేరా! పాటపాడి బ్రతిమాలేరా! నాట్యమాడి దరిచేరేరా! మాలల్లి, మైమరపించేరా— మనసుదోచే మరి యాదలు చేసేరా,

చేయరైతిరో,—మరి వారూ మీరు మంత్రములు కారు: వైరాగ్య మీమాంసలు నేరు: వారు నరసులు: మీరు—కాలేరు సన్యాసులు: వైరాగ్యమంటిరి—

మాధవి మాటలకు, వారి మనసు విప్పారింది: మోము వికసించింది: కన్నులు విచ్చుకుని వెనువెంటనే అరమోడ్పులైనవి: పెదవిమీద చిరునవ్వు తొంగి చూచింది—

'......గురుడు తెలియక, గురి కుదరక, గురువెవ్వరయ్యేరా, అనుకుంటూ, నీనామమే మననం చేసుకుంటూ సన్నిధికి వచ్చినానయ్యా! ఎదుట గురువు ఉన్నది తెలుసుకోలేక పోతినయ్యా!...'



తెలుగు పత్రికలన్నిటిలో 'ఆంధ్రసచిత్ర వారపత్రిక' సర్క్యులేషన్ అధికమైనది




# రాగమాలిక

అనుకుంటూ స్వామికి మ్రొక్కినవారై --మాధవి వంక చూసి,—

మిమ్ములను గురువులుగా వరించాము—అవంగా, మేమూ, మిమ్ములను వరించాము, అప్పటినుంచి ఏతీరున—

మా తీరున: దైవాన్ని సేవించడం, దైవ సములకు సపర్యలు చేయడం— మా వ్రతం—రంథ కులమయ్యే మాది: తాను సన్యాసి, తనకీ తగులాట మేమో అని అనుకునేనా,—పోనీ, గురుదక్షిణ దయ చేయండి— గురుదక్షిణ ఏమా,—పుత్రభిక్ష!— పతితులు కావద్దు— పంకోచము వద్దు— స్వామి సన్నిధిలో పాదపు తీవాలు పొరటిల్లేనాడు.

అమా యమునా—తానే బృందావనమును తనమునకు బృందావనమును ప్రవహించే యమునానది పరవశమే రాసలీల— యమున పొంగే యోగ సాధన—! కావా!—

వేదమే—వ్రేపల్లెవాడ!— నాదమే నందునిమేడ మాధవుడే పాడేపాపడు—వినుటనున్నదే యశోద— కాదా!

స్వామి. కలత నిదురలో కలవరించినట్లు— అమ్మా! అన్నారట—మాధవి ఉప్పొంగి పోయినదట— దేవేరమ్మా! నీదివెన దక్కినదమ్మా!— అమ్మా అనిపించు కుంటినమ్మా! అన్నదట!—

ఆ మాధవి, ఏమైందంటావా!—మాధవ స్వామికి తెలియాలి! మరల నరమానవులకు కనిపించలేదు— పుణ్యాత్మురాలు!—

అమ్మడూ—రాజుకు పంకలు దిద్దింది!
సన్యాసికి సన్మార్గం ఉపదేశించింది:
సానిపాప కనుకనే—ఆపాపం మట్టింది:
ఆసాధన అబ్బింది: ఆపునత, ఆగరిమ,

తలవంచుకుని,— తాళి కట్టించుకుని,— తల్లి బ్బులయే ఐదువరాండ్ర కెక్కడిదమ్మా: వారికి భర్తయే దైవం: దైవమే సుపభర్త—ఆ దైవానికి తలవంచే ధర్మదాములము: పరులకు బానిసలము కాము:

యిది, సంసారుల నింద కాదమ్మా!— వారు అలాగే వర్ధిల్లాలి: సంగీత నాట్యాల లోకానికి దైవ సాక్షాత్కారం చేస్తూ,-నేరనివారికి సరసత నేర్పుతూ, మాధవునికి ప్రతినిధులైన్ మన మీలాగే వర్ధిల్లాలి:

వనరైన సానిపాప లోకానికి రక్ష:
సానులు సంసారులైతే—లోకానికి శిక్ష:

దేశంలో కళాకాంతులుండవు: సరసాలకూ, లలిత కళలకూ సాగరమే గతి!—

అర్థమయిందా—అమ్మా!—యిక ఆ ఆలాపన కట్టిపెట్టు: కలతదీరి కలకలలాడవే— కలకండ పుక్కిట పట్టవే— గొంతు నొవ్వకపోగా, గోరు వెచ్చగా ఉండేవు: పాయసాలు మాని, పనసతొనలు మెక్కవే— చిక్కిచిక్కక వలపించే చిలిపితనాల వేళ,—వేళకు, పట్టుమని వంటికింది కావేమే!

అమ్మడూ: మనకథ విన్నావు
కలలోంచి మేలుకున్నావు: ఇక—
కన్నులద్దుకో—ఒళ్ళు సద్దుకో,
వచ్చేవారికి విసొద్దుకావద్దు—దిక దిగని
దిద్దుకో! ☆